వేములవాడ టౌన్: రాజన్న ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న హైకోర్టు జడ్జి దంపతులు

వేములవాడ టౌన్: రాజన్న ఆలయంలో స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

వేములవాడ టౌన్: సదుపాయాల గురించి భక్తులను అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

వేములవాడ టౌన్: నృత్యం చేస్తున్న కళాకారులు

కోనరావుపేట: నిజామాబాద్‌లోని గుడిపేట రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

హరహర మహాదేవ.. శంభో శంకర

సిరిసిల్ల రూరల్: బస్వాపూర్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అలంకరించిన శివలింగం

● ఘనంగా మహాశివరాత్రి వేడుకలు ● రాజన్న సన్నిధిలో 2లక్షలకు పైగా భక్తులు ● కిటకిటలాడిన ఆలయాలు

వేములవాడ టౌన్: రాజన్న ఆలయం ఎదుట కిక్కిరిసిన భక్తులు

వేములవాడ టౌన్, మార్చి 8: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి ఆలయం శుక్రవారం శివనామస్మరణతో మార్మోగింది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తజనంతో పోటెత్తింది. దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకోగా, వేములవాడ పట్టణం కిటకిటలాడింది. అలాగే అద్దాల మండపంలో స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అనువంశిక అర్చకులు దాదాపు 2.30గంటలపాటు మహాలింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం 5నుంచి 6గంటల వరకు స్వామి వారికి ప్రాతఃకాలపూజ, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భగుడిలో ఆర్జిత సేవలను రద్దు చేశారు. రాత్రి 11.30 గంటలకు ఆలయ గర్భగుడి ఎదుట లింగోద్భవకాలంలో 11మంది రుత్విక్కులతో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని కనులపండువగా జరిపించారు.

రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు

వేములవాడ శ్రీ రాజన్నను హైకోర్టు జడ్జి కే సురేందర్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకోగా, స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అద్దాల మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించగా, ఈవో కృష్ణప్రసాద్ ప్రసాదం అందజేశారు. అలాగే స్వామివారిని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, కలెక్టర్ అనురాగ్‌జయంతి, జిల్లా జడ్జి ఎన్ ప్రేమలత, వేములవాడ సబ్ జడ్జి రవీందర్, జూనియర్ సివిల్ జడ్జిలు ప్రవీణ్, జ్యోతిర్మయి, సృజన, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి దర్శించుకోగా, వారిని అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి ఈవో కృష్ణప్రసాద్, ఆలయ పర్యవేక్షకులు స్వామి వారి ప్రసాదం అందించారు.

దీక్ష విరమించిన శివస్వాములు

దాదాపు మూడు వేలకు పైగా శివస్వాములు 41 రోజులుగా భక్తిశ్రద్ధలతో శివదీక్షలు చేపట్టారు. వెంట తెచ్చుకున్న ఇరుముడులను రాజన్న ఆలయంలో చెల్లించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో దీక్ష విరమణ చేశారు.

కిటకిటలాడిన ఆలయాలు

ముస్తాబాద్/రుద్రంగి/ఇల్లంతకుంట/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/ సిరిసిల్ల రూరల్/ చందుర్తి/ గంభీరావుపేట, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని శివాలయాల్లో కిటకిటలాడాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించగా, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉపవాసలు ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రంతా శివనామస్మరణ చేస్తూ జాగరం చేశారు. అలాగే రుద్రంగిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా సాగగా, భక్తులు పూజలు చేశారు. మానాలలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లిలోని రామలింగేశ్వర ఆలయంతోపాటు పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొలుగూరి రాజేశ్వర్‌రావు దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని జరిపించగా, నాయకులు, భక్తులు పూజలు చేశారు. కోనరావుపేటలోని హనుమాన్ ఆలయం, నిజామాబాద్‌లోని గుడిపేట రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించగా, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వట్టిమల్లలో శివసాయి ఆలయం, మామిడిపల్లిలోని శ్రీమహాదేవ శివాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తంగళ్లపల్లిలోని శివాలయం, భీమేశ్వరాలయం, బస్వాపూర్‌లోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు పూజలు చేశారు. చందుర్తి తోపాటు ఎన్గల్, మూడపల్లి, మల్యాల, బండపల్లిలోని ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. గంభీరావుపేటలోని మార్కండేయ ఆలయం, సముద్రలింగాపూర్ శివాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. రాత్రి స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను పురవీధులుసేవపై ఊరేగించారు.

ఏర్పాట్లను పరిశీలించిన విప్, కలెక్టర్, ఎస్పీ

వేములవాడ రాజన్న సన్నిధిలో వీవీఐపీ, వీఐపీలతోపాటు సాధారణ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ఆవరణలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్ పరిశీలించారు. క్యూలో ఉన్న భక్తులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా భక్తులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు పరిశీలించి, నిర్వాహకులు, వలంటీర్లను అభినందించారు.

వేములవాడ టౌన్: సదుపాయాల గురించి భక్తులను అడిగి తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి: కల్యాణమహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు

ముస్తాబాద్: శివాలయంలో పూజలు చేస్తున టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యుడు డాక్టర్ ఎరవెల్లి చంద్రశేఖర్‌రావు దంపతులు

గంభీరావుపేట: సముద్రలింగాపూర్ ఆలయంలో శివకల్యాణం, జరిపిస్తున్న అర్చకులు, హాజరైన భక్తులు

వేములవాడ టౌన్: ఆలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ టౌన్:మాల విరమణ చేసేందుకు రాజన్న ఆలయంలో బారులు తీరిన శివదీక్షాపరులు

వేములవాడ టౌన్: రాజన్న ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఎల్లారెడ్డిపేట: అక్కపల్లి గ్రామంలో స్వామివారికి అభిషేకం చేస్తున్న భక్తులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మహిళలు స్వశక్తితో ఎదగాలి

● సమాజాభివృద్ధిలో కీలపాత్ర పోషించాలి ● కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

వెంకట్రావుపల్లిలోని రహదారిలో చాయ్ దుకాణం నడుపుతున్న మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

వేములవాడ, మార్చి 8: మహిళలు స్వశక్తితో ఎదిగి, సమజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, పారిశ్రామిక రంగాల్లోనూ అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కరీంనగర్ నుంచి సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్తే క్రమంలో బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లిలో రోడ్డు పక్కన టిఫిన్ సెంటర్ వద్ద ఆగారు. అక్కడ టిఫిన్ సెంటర్ నడుపుతున్న ముగ్గురు మహిళలతో కాసేపు ముచ్చటించారు. హోటల్ ఎంతకాలంగా నడుపుతున్నారు? రోజు ఎంతమేరకు ఆదాయం వస్తుందో? అడిగి తెలుసుకున్నారు. తర్వాత తన అనుచరులతో కలిసి అక్కడే అల్పాహారం చేశారు. మూడేండ్లుగా హోటల్ నడుపుతున్నామని, ఇతరులపై ఆధారపడకుండా కష్టపడి బతుకుతున్నామని వారు తెలిపారు. తన కూతురు అగ్రహారంలో పాలిటెక్నిక్ కళాశాలలో చదివిందని, బీటెక్ చేయించడానికి సిద్ధంగా ఉందని సదరు నిర్వాహకురాలు తెలిపింది. స్వశక్తితో హోటల్ నిర్వహిస్తూ.. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను వినోద్‌కుమార్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నాంపల్లి గుట్టపై రద్దీ

వేములవాడ రూరల్, మార్చి 8: వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్టపై భక్తుల తాకిడి అధికంగా ఉన్నది. మహా శివరాత్రిని పురస్కరించుకొని రాజన్నను దర్శించుకున్న అనంతరం భక్తులు నాంపల్లి గుట్టపైన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారితో పాటు కాళీయమర్థనంలోని శ్రీకృష్ణుడిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గుట్టపై సందండి నెలకొన్నది. దాదాపు 20వేలకు పైగా భక్తులు వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

జనవాసంలోకి చుక్కల దుప్పి

కోనరావుపేట, మార్చి 8: వీధికుక్కలు వెంబడించడంతో చుక్కల దుప్పి జనవాసంలోకి ప్రవేశించింది. గ్రామస్తులు గమనించి కుక్కల బారినుండి రక్షించారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని డంప్ యార్డు సమీపం నుంచి వీధి కుక్కలు చుక్కల దుప్పిని వెంబడించాయి. బస్టాండ్ వరకు రావడంతో గ్రామస్తులు బాలయ్య, కిరణ్ గమనించి చుక్కల దుప్పిని కాపాడి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు బాలరామ్, దేవయ్య అక్కడికి చేరుకుని దుప్పికి చికిత్స చేయించారు. అనంతరం శివంగాళపల్లిలోని అటవీ ప్రాంతంలోకి దుప్పిని వదిలేశారు. అటవీ ప్రాంతంలో జంతువుల దాహార్తి కోసం అధికారులు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శృంగేరి శారదాపీఠం తరపున

రాజన్నకు పట్టువస్త్రాల సమర్పణ

పట్టువస్త్రాలను స్వామివారికి అందజేయడానికి వెళ్తున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, మార్చి 8: వేములవాడ రాజరాజేశ్వర స్వామివారికి శుక్రవారం దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం తరపున ఆస్థాన పండితుడు వ్యాసోజుల రాధాకృష్ణశర్మ పట్టువస్త్రాలు తీసుకురాగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారికి అందజేశారు. అనంతరం ఆస్థాన పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కాగా స్వామివారిని రాజ్యసభ ఎంపీ విజయేంద్రప్రసాద్ దర్శించుకున్నారు. ఆలయంలో వారికి ఆలయ ఉపప్రధానార్చకులు శరత్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని స్వామివారి అద్దాల మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి స్వామివారి శాలువాకప్పి, ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ ఈవో కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మానస, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ సరస్వతి

గంభీరావుపేట,గోరంటాలలో మహిళలను సన్మానిస్తున్న జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ

సిరిసిల్ల రూరల్/గంభీరావుపేట, మార్చి 8: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ పడిగెల మానస నివాసంలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సద్ద రోజా, తదితరులు ఉన్నారు.

● గంభీరావుపేట మండలం గోరంటాలలో మహిళా ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల ఉద్యోగులను జడ్పీ టీసీ కొమిరిశెట్టి విజయ సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జడ్పీటీసీ సూచించారు. కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యుడు ఎర్రం అంజిరెడ్డి, మాజీ సర్పంచులు కొలుముల అంజమ్మ, ఎర్రం లతిక, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

జీవాలు మృత్యువాత

కోనరావుపేట, మార్చి 8: కొండాపూర్ గ్రామంలో కుక్కలు దాడి చేయడంతో గొర్రె, మేక పిల్లలు మృత్యువాత చెందాయి. గ్రామానికి చెందిన బెదిరె రాములు రోజు మాదిరిగానే తన జీవాలను మేత కోసం తీసుకెళ్లాడు. ఈ క్రమంలో నాలుగు గొర్రెలు, ఐదు మేక పిల్లలను కొట్టంలోనే ఉంచి వెళ్లాడు. దీంతో గ్రామంలోని కుక్కలు గుంపులుగా కొట్టంలో చొరబడి దాడి చేయడంతో గొర్రె, మేక పిల్లలు మృతి చెందాయి. జీవాలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న రాములు మృతిచెందిన వాటిని చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. సుమారు రూ.60వేల వరకు నష్టం వాటిల్లినట్లు, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వాపోయాడు.

డెంగీతో ఒకరి మృతి

కోనరావుపేట, మార్చి8: ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల రాములు(52) వ్యవసాయం చేసుకుంటూ జీవనంసాగిస్తున్నాడు. రెండు రోజుల క్రితం జ్వరంతో సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లగా, వైద్యులు డెంగీ లక్షణాలను గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు.

నేతన్నలకు ఉపాధి కల్పించాలి

● పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్

కలెక్టరేట్, మార్చి 8: వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్ల బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో పవర్‌లూం, అనుబంధ రంగాల యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం కోడం రమణ అధ్యక్షతన జరిగింది. వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల గురించి చర్చించారు. నేతన్నల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా ఈ నెల 11న కార్మికులందరితో పెద్దఎత్తున అంబేద్కర్ చౌక్ వద్ద రాస్తారోకో చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మూషం రమేశ్ మాట్లాడుతూ, ప్రస్తుతం వస్త్ర పరిశ్రమలో కొన్ని నెలల నుంచి సరైన ఉపాధి లేక నేతన్నలు కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మళ్లీ ఆకలి చావులు, ఆత్మహత్యలు పునరావృతం అయ్యే అవకాశం ఉందన్నారు. పవర్‌లూం, అనుబంధ రంగాల కార్మికులు సోమవారం ఉదయం 10గంటల సిరిసిల్ల కళాశాల గ్రౌండ్ వద్దకు రావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, ఉడుత రవి, కుమ్మరికుంట కిషన్, బెజుగం సురేశ్, ఒగ్గు గణేశ్, ఎలిగేటి శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.